ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024 లోక్ సభ ఎన్నికలు 21 వ శతాబ్దపు భారతదేశానికి చాలా ముఖ్యమైన ఎన్నికలని బిజేపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్ఫోర్స్మెంట్ directorate తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటీషన్ ను ఢిల్లీ హై కోర్టు ఈరోజు తిరస్కరించింది.
3. రేపు ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూ ఢిల్లీ లో హోమియో సదస్సు ప్రారంభిస్తారు.
4. రానున్న వారం రోజుల్లో దేశంలో అనేక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియచేసింది.

**PM RALLY-MP:** 2024 లోక్సభ ఎన్నికలు 21వ శతాబ్దపు భారతదేశానికి అతి ముఖ్యమైన ఎన్నికలని బిజేపి సీనియర్ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు . మధ్యప్రదేశ్లోని బాలఘాట్ లో ఒక సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇది కేవలం ఎన్నిక కాదని నూతన భారతావని నిర్మాణానికి ఒక ఉద్యమం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే మంత్రాన్ని అనుసరిస్తుందని దేశంలో ప్రతి నగరానికి గ్రామానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు . మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యాధునిక మౌలిక సదుపాయాల కోసం కోట్లది రూపాయలు ఖర్చు చేస్తుందని చెప్పారు . సమాజంలో దళితులు వెనుకబడిన గిరిజన వర్గాల పట్ల గౌరవంతో తాము విచరిస్తున్నామని గత ప్రభుత్వాలు వారికి కనీస గుర్తింపు ఇవ్వలేదని ఆయన

అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు గోవింద గురువు వంటి విప్లవకారుడికి కూడా స్వాతంత్ర సమరయోధుడి హోదా ఇవ్వలేదని ఆయన అంటూ తంతియా మామను గౌరవించిన బిజెపి ప్రభుత్వం తొలిసారిగా భగ్వాన్ బిర్సా ముండా జయంతి రోజు గిరిజన జాతీయ దినోత్సవాన్ని ప్రకటించిందని ప్రధానమంత్రి చెప్పారు . మన దేశ విదేశాంగ విధానం కూడా ఎంతో సమర్ధవంతంగా నడుస్తోందని చెబుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర దేశాలకు తమ గురించి ఫిర్యాదు చేసేందుకు వెళ్లేదని కానీ ఇప్పుడు కాలం మారిపోయిందని ప్రపంచంలో అతిపెద్ద దేశాలు ఒకటితో ఒకటి యుద్ధం చేసుకుంటున్న దేశాలు కూడా తమ సమస్యల గురించి చెప్పుకునేందుకు భారత్ కి వస్తున్నాయని మోదీ అన్నారు . మన దేశానికి అంతర్జాతీయంగా ఉన్న ప్రతిష్ట హోదా చూసి ప్రతి ఒక్క భారతీయుడి ఆత్మస్థైర్యం ఆత్మ అభిమానం మరింతగా పెరిగిందని ఆయన అన్నారు.

NSD

**ASSAM- AMIT SHAH**: గత పది ఏళ్ళలో అస్సాం ఇతర ఈశాన్య రాష్ట్రాలు మునుపెన్నడూ లేని స్థాయిలో అభివృద్ధి సాధించాయని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ చెప్పారు . లక్కీంపూర్ లోకసభ నియోజకవర్గంలో ఆయన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అస్సాం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించిందని ఆరోపించారు . ప్రధాన భాగంగా ఆవిర్భవించిందని ఆయన చెప్పారు . గత పదేళ్లలో నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక శాంతి ఒప్పందాలపై సంతకాలు జరిగాయని, 9500 మందికి పైగా తీవ్రవాదులు లొంగిపోయి ప్రధాన జన జీవన స్రవంతిలో చేరారని చెప్పారు . భద్రత పరిస్థితి మెరుగు కావడంతో సాయుధ దళాల ప్రత్యేక అధికార చట్టాన్ని ఈశాన్య ప్రాంతంలో 80% ప్రాంతాల నుంచి ఉపసంహరించారని ఆయన గుర్తు చే శారు. అస్సాంలోని లకహిమ్ పూర్ నియోజకవర్గానికి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ప్రధాన బరువ ప్రతినిత్యం వహిస్తున్నారు.

ఈసారి లోక్సభ ఎన్నికల రెండవ విడతలో 1,210 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండవ విడత పోలింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషన్ తెలియజేసింది. 88 నియోజకవర్గాలకు 2,603 నామినేషన్లు పరిశీలన అనంతరం 1428 నామినేషన్లను ఆమోదించారు. నిన్న అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీ . ఈనెల 26వ తేదీన రెండో విడత పోలింగ్ జరుగుతుంది కేరళలో అత్యధికంగా 20 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో 500 నామినేషన్లు దాఖలు కాగా కర్ణాటకలో 14 స్థానాలకు 491 నామినేషన్లు వచ్చాయి.

పశ్చిమ బెంగాల్ లోక్సభ ఎన్నికలు స్వేచ్ఛగా సజావుగా జరిగేలా చూసేందుకు మరో వంద కంపెనీల కేంద్ర సాయుధ అనుబంధ దళాలను మోహరించాలని ఎన్నికల కమిషన్ హోం మంత్రిత్వ శాఖను ఆదే శించింది. 55 కంపెనీల కేంద్ర రిజర్వ్ పోలీసులను 45 కంపెనీల సరిహద్దు భద్రత దళాన్ని కూడా కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో మోహరిస్తున్నారు. ఈనెల 15వ తేదీ లోపుగా సైనిక ఫలగాలను రాష్ట్రానికి తరలించాలని ఆదేశించారు.

NSD

**KAVITHA:** ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీని న్యాయస్థానం మరో 14 రోజులు పొడిగించింది. తీహార్ జైల్లో ఉన్న కవిత జ్యుడిషియల్ కస్టడి ఈరోజుతో ముగియడంతో ఈడి అధికారులు ఆమెను సిబిఐ కోర్టులో హాజరుపరిచారు. ఎమ్మెల్సీ కవిత సాక్షులను ప్రభావితం చేశారని , సాక్ష్యాలను తారుమారు చేశారని అందుకే 14 రోజుల జ్యుడిషియల్ కస్టడిని పొడిగించాలని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చేసిన విజ్ఞప్తిని ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా అనుమతించారు. ఢిల్లీ మద్యం కేసులో తనకు ఎలాంటి ఆర్థిక లబ్ది లేదని, ఇందులో తాను కేవలం బాధితురాలిని మాత్రమేనని కవిత సిబిఐకి రాసిన లేఖలో పేర్కొన్నారు. బెయిల్ ను మంజూరు చేయాలని న్యాయమూర్తికి కవిత విజ్ఞప్తి చేశారు.

NSD

**KEJIRIWAL PLEA:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ తనని అరెస్టు చేయడం సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ ఢిల్లీ హైకోర్టు ఈరోజు తిరస్కరించింది . తనను ఈడి కస్టడీకి పంపుతూ విచారణ న్యాయస్థానం ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను కూడా ఆయన సవాల్ చేశారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ ను సమర్థిస్తూ జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎన్ఫర్స్మెంట్ డైరెక్టర్ తగు పత్రాలు వాంగ్మూలాలు , సాక్షాధారాలను సమర్పించిందని కేజ్రీవాల్ కు గోవా ఎన్నికల కోసం డబ్బు ముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన అభ్యర్థి స్వయంగా వాంగ్మూలం ఇచ్చాడని పేర్కొన్నారు . సార్వత్రిక ఎన్నికలకు ముందు తనను అరెస్టు చేశారని అంటూ కేజ్రీవాల తరఫున న్యాయవాది చేసిన వాదనను ఆలకిస్తూ కోర్ట్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ దురుద్దేశంతో అరెస్ట్ జరిపినట్లు చెప్పేందుకు ఎటువంటి రుజువులు లేవు కనుక తాము ఆ వాదనను ఆమోదించడం లేదని చెప్పింది . అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం న్యాయ నిర్బంధంలో ఉన్నారు మార్చి 21వ తేదీ నాడు ఆయనను అరెస్ట్ చేశారు.

NSD

**BJP-AAP-KEJRIWAL:** ఆమ్ ఆద్మీ పార్టీ అహంకారం పటాపంచలైందని భారతీయ జనతా పార్టీ వ్యాఖ్యానించింది పార్టీ ప్రతినిధి సుధాంశు త్రివేది న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ తాను ఎంతో నిజాయితీపరుడునని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ చేసిన ప్రకటనలన్నీ కూడా ఇప్పుడు వాస్తవాలు , సాక్షాధారాలతో నీరుగారిపోయాయని వ్యాఖ్యానించారు . అయితే తమ పార్టీ సుప్రీంకోర్టులో ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తెలియజేశారు.

NSD

**PREZ-HOMEOPATHIC SYMPOSIUM:** రేపు ప్రపంచ హోమియోపతి దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల హోమియో సదస్సును న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. ఢిల్లీలోని ద్వారకాలో యశోభూమి కన్వెన్షన్ సెంటర్లో ఈ సదస్సు జరుగుతుంది . కేంద్ర హోమియోపతి పరిశోధన సమితి ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రెండు రోజుల సదస్సు పరిశోధనకు సాధికారత కల్పించడం ప్రావిణ్యం సమర్థత పెంచడం అనే ఇతి వృత్తంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుంది . సంపూర్ణ ఆరోగ్యం స్వస్థతను పెంపొందించి హోమియోపతి పరిశోధనలో అత్యాధునిక పరిజ్ఞానాలను వినియోగించుకోవడంపై ఈ సదస్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు . ఈ శాస్త్రీయ సదస్సులో ప్రజారోగ్యం మహమ్మారులు హోమియోపతి ఔషధాల క్రమబద్ధీకరణ మౌలిక పరిశోధనా మొదలైన వాటిపై కూడా దృష్టి సారిస్తారు. ఈ సందర్భంగా అనేక ప్రచురణలను ఆవిష్కరిస్తారు.

NSD

**IMD-WEATHER:** దేశంలో అనేక ప్రాంతాల్లో రానున్న రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ , విదర్భ మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ , జార్ఖండ్, ఒడిశా, బీహార్, అండమాన్ నికోబార్ దీవుల్లో శనివారం వరకు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చు. తెలంగాణ , కేరళ మొదలైన ప్రదేశాల్లో కూడా రానున్న వారం రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న అయిదు రోజుల పాటు ఈశాన్య భారత దేశంలో అనేక చోట్ల వర్షం మంచు కురుస్తాయి. వేసవి సూచన కూడా చేస్తూ వాతావరణ శాఖ , గురువారం వరకు కేరళ మాహే , సౌరాష్ట్ర కచ ప్రాంతాల్లో తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని చెప్పారు. కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ రాయలసీమలో కూడా గురువారం వరకు తీవ్రమైన వేడి నెలకొంటుంది.

NSD

**KGS::DIVYA SSP-I 09.04.2024**